క్లుప్తంగా

ఉద్యోగుల సమస్యలపై అర్జీల స్వీకరణ



చిలకలపూడి(మచిలీపట్నం): ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో ఉద్యోగుల సమస్యలపై శుక్రవారం సాయంత్రం అర్జీలు స్వీకరించారు. ఉద్యోగులు కలెక్టర్‌కు వివిధ సమస్యలను వివరించారు. అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఉద్యోగుల గ్రీవెన్స్‌లో ఐదు అర్జీలను ఆయన స్వీకరించారు. వీటిని సంబంధిత అధికారులకు పంపుతామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. కేఆర్ఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, అధికారులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి



కోడూరు: క్యాన్సర్ వ్యాధిలో బాధపడుతూ మృతిచెందిన చాట్రగడ్డ ఏసుబాబు మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు నివాళులర్పించారు. కోడూరుకు చెందిన ఏసుబాబు కొంతకాలం క్యాన్సర్‌తో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం ఏసుబాబు మరణించడంతో విషయం తెలుసుకున్న రమేష్‌బాబు, ఏసుబాబు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, ఎంపీటీసీలు బడే గంగాధరరావు, తిమ్మన నాంచారయ్య, ఎస్సీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ వెన్నా ప్రసాద్, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఖరీఫ్ ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనాలి

కృత్తివెన్ను: ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధర చెల్లించి ప్రభుత్వం నిర్ణయించిన ఎంఎస్‌పీ ధరకే కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన మరికొంతమంది రైతుసంఘ నాయకులు, రైతులతో కలసి వివిధ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని రెవిన్యూ అధికారులకు అందించారు. ఈ ఏడాది రబీ పంటకు అనుమతి ఇచ్చి పూర్తిస్థాయిలో సాగునీరివ్వాలన్నారు. ఆక్వాసాగును రక్షించాల్సిన బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ఉప్పునీరు తాకిడి కారణంగా చనిపోతున్న కొబ్బరిచెట్లను సైతం గుర్తించి రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. వినతి పత్రాన్ని రైతుసంఘ ప్రతినిధులు కె.రాంబాబు, నీలాజలం, హరిబాబు, బుచ్చిరెడ్డి, నాగభూషణం, పండుబాబు, శ్రీనివాసరావులు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావుకు అందజేశారు.

పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా నాగేశ్వరరావు

కొక్కిలిగడ్డ(మోపిదేవి): మండలంలోని కొక్కిలిగడ్డ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్ పర్సన్‌గా కోనేరు నాగేశ్వరావును ఎంపిక చేశారు. దీంతో మండంలోని 10 సొసైటీ సంఘాలకు పీఏసీఎస్ చైర్ పర్సన్‌ల ఎంపిక పూర్తయింది. చైర్ పర్సన్‌గా నాగేశ్వరావు, కమిటీ సభ్యులుగా మలిశెట్టి రాజేంద్రప్రసాద్, కేసాని నాగమల్లేశ్వరావులను నియమించారు. ఇప్పటి వరకు ఎంతో ఉత్కంఠ కలిగించిన ఈ సొసైటీకి పేరు ఖరారు కావడంతో సద్దుమణిగింది.

స్వల్పంగా పెరిగిన హుండీ ఆదాయం

అవనిగడ్డ: లంకమ్మ అమ్మవారి హుండీ కానుకలను శుక్రవారం లెక్కించారు. ఆరు నెలల కాలానికి రూ.7,72,753 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు(వాసు) చెప్పారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 16 వరకు 175 రోజుల కాలానికి గానూ ఈ మొత్తం వచ్చిందన్నారు. గతం కంటే రూ.22 వేలు స్వల్పంగా పెరిగింది. ఈ హుండీ లెక్కింపులో అధికారి సుధాకర్, గ్రామ పెద్దలు అన్నపరెడ్డి వెంకటస్వామి, యాసం శ్రీరాములు, అన్నపరెడ్డి జయ భాస్కరరావు, యక్క టి కృష్ణ, పెనుమూడి చంద్రశేఖర్, తలగడదీవి బాలకృష్ణ,రేపల్లె, సేవకులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాల విద్యార్థులకు శిక్షణ

బంటుమిల్లి: మండల పరిధిలోని అర్తమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఒక రోజు ఒకేషనల్ (ఇండస్ట్రియల్ విజిట్) నిర్వహించారు. పెడన మండలం నందమూరు శ్రీ వాసవి ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులకు ఒక రోజు వృత్తి విద్య ఎలక్ట్రానిక్ రంగం గురించి శిక్షణతో అవగాహన కలిగించారు. హెచ్‌ఎం వి.విజయలక్ష్మి పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో 9, 10 తరగతుల విద్యార్థులు 111 మందికి వృత్తి విద్యా కోర్సుకు సంబంధించి పలు పరికరాలు వాటికి అనుబంధమైన కంప్యూటర్ విభాగాలపై అధ్యాపకులు వివరించారు.

వైద్య విద్య ప్రైవేటీకరణను అడ్డుకోవాలి

వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రాము



మల్లంపూడి గ్రామంలో ఇంటి వద్ద మహిళతో సంతకం చేయిస్తున్న రాము తదితరులు

బంటుమిల్లి: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆలోచనలను ప్రజలు సంఘటితంగా అడ్డుకోవాలని వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రమేష్ (రాము) అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగన్నచెరువు, మల్లంపూడి, చోరంపూడి, ములపర్రు, ఆముదాలపల్లి, రామవరపుమోడి గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించారు. ఈ సభల్లో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు జిల్లాకు ఒక ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేసి, పేద ప్రజలకు వైద్య సేవలను దూరం చేస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రైవేటు వ్యాపారం అంటే మక్కువ అని ప్రతి రంగాన్ని తన తాబేదారుల పరం చేసేందుకు కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. దీనిని ప్రజలు సంఘటితంగా అడ్డుకోకపోతే పేదలకు ఉచిత వైద్యం అందని ద్రాక్షపండుగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరించి రాష్ట్ర గవర్నర్‌కు పంపి కూటమి ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనలకు చరమగీతం పాడేందుకు జగనన్న ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని రాము కోరారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. ఎంపీపీ వి.చినబాబు, పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు టి.శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఒ.చిన్నారిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, సర్పంచ్‌లు బి.చంద్రశేఖర్, బి.రమేష్, ఎంపీటీసీ పి.వీరబాబు, పార్టీ వివిధ విభాగాలు కన్వీనర్లు, మండల, గ్రామ స్థాయి నాయకులు పి.శివ, కే.మహంతి, పీ.బాబూరావు, పీ. పుష్పం, ఎం.రాజబాబు, కే సుబ్బారావు, ఎం.నరేష్, ఎం.మురళి, కే శ్రీనివాసరావు, వై.వెంకటేశ్వరరావు, జే.కనకరాజు, జే అప్పారావు, జే.రాముడు, ఎం.వెంకటేశ్వరావు, సీతారామస్వామి, టి.సాంబశివరావు, పి. ఆంజనేయులు, బి.రమేష్, జి.నాని, వై.మోహన్‌రావు, వై.ఆంజనే యులు, బి.నాగార్జున, కే వెంకటేశ్వరరావు, పి.రాంబాబు, జీవీ రాజు, జి.శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం రాము ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేసి సంతకాలు సేకరించారు.

బిల్లుల చెల్లింపునకు తక్షణ చర్యలు చేపట్టండి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

కలెక్టర్ బాలాజీ

చిలకలపూడి(మచిలీపట్నం): వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తి చేసిన పనుల బిల్లుల చెల్లింపునకు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో శుక్రవారం సాయంత్రం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పూర్తి చేసిన పనులకు సకాలంలో బిల్లులు రూపొందించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కాంట్రాక్టర్లకు తుది బిల్లు చెల్లించేంత వరకు అధికారులదే బాధ్యత అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యం ఏర్పాటుకు పైప్‌లైన్ నిర్మాణం, మైక్రో ఫిల్టర్ల ఏర్పాటు తదితర పనులకు సీఎస్ఆర్, ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్వచ్ఛభారత్ కింద జిల్లాకు మంజూరైన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డివిజనల్ ఇంజినీర్లు నటరాజ్, సీపీవో భీమరాజు, గనులశాఖ ఏడీ కొండారెడ్డి, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

సీజేపై దాడి యత్నానికి నిరసన



చల్లపల్లిలో నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చల్లపల్లి: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై దాడిచేసిన వారిపై సుమోటోగా కేసు నమోదు చేయాలని అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కొక్కిలిగడ్డ నవీన్, అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షుడు కొడాలి ఏలియా, చల్లపల్లి, మోపిదేవి మండలాల అధ్యక్షులు కొల్లూరు సురేంద్ర, కొక్కిలిడ్డ రమేష్‌ల అధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగ ఆదేశానుసారం ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయ డీటీ శ్రీతలకు వినతి పత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మట్టా చిన్నా, తాడంకి శ్రీకాంత్, కొమ్ము మల్లిబాబు, కొడాలి బాబూరావు, కొడాలి చింతయ్య, కొక్కిలిగడ్డ బాలు, కొడాలి శశిబాబు, కొక్కిలిగడ్డ ప్రేమ్‌కుమార్, కొడాలి పెద్దా, కొడాలి నాని, కొక్కిలిగడ్డ రవీంద్ర, కొక్కిలిగడ్డ వరుణ్, కొక్కిలిగడ్డ నరేష్, కొల్లూరి ఆనంద్, చొరగుడి వీరయ్య, మోటుపల్లి ప్రశాంత్ పాల్గొన్నారు.

బంటుమిల్లి: సీజేపై దాడి యత్నానికి నిరసనగా ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. బంటుమిల్లి, పెడన పట్టణంలో నాయకులు ర్యాలీలు చేసి తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మునిపల్లి సుధాకర్, సీపీఎం నాయకులు ఎం.శివ, సీహెచ్.కొండయ్య తదితరులు పాల్గొన్నారు. దాడికి పాల్పడ్డ రాకేష్ కిషోర్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

కోనేరుసెంటర్: సుప్రీంకోర్టు జడ్జి బీఆర్ గవాయిపై జరిగిన దాడి యత్నాన్ని ఖండిస్తూ మచిలీపట్నం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం మండల డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రాన్ని అందించారు. సుప్రీంకోర్టు జడ్జిపై దాడికి పాల్పడిన వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మచిలీపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు మట్టా గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. నాయకులు చిట్టూరి అర్జునరావు, బండారీ సోమేశ్వరరావు, ఎంఎస్‌పీ అధ్యక్షుడు జూనపూడి పృధ్వీ, గురవిందపల్లి విజయబాబు, సీహెచ్ యువరాజు,బాలాజీ పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను హరించటం తగదు

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ప్రజాసంఘాలు, పాత్రికేయులు



అవనిగడ్డలో నల్ల రిబ్బన్లు కట్టుకొని ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు



మౌన ప్రదర్శన చేస్తున్న జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు

చిలకలపూడి(మచిలీపట్నం): ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తున్నందున అక్రమ కేసుల్లో కూటమి సర్కార్ వేధింపులకు గురిచేస్తోందని దీనిని ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ నకిలీ మద్యం తయారీదారుల ఆగడాలను బయటపెట్టినందుకే కక్షసాధింపులకు పాల్పడుతున్నారన్నారు. హైదరాబాద్‌లోని 'సాక్షి' ప్రధాన కార్యాలయంలో పోలీసులు రోజుల తరబడి హల్‌చల్ చేస్తూ నోటీసుల పేరుతో ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డిని వేధింపులకు గురిచేయటం హేయమైన చర్య అన్నారు. ఇది రాజ్యాంగ హక్కుల అణచివేతగా తాము భావిస్తున్నామన్నారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో పోలీస్ అధికారులు ఈ విధంగా ప్రవర్తించటం దారుణమన్నారు. పత్రికల్లో ఒక వార్తను ప్రచురిస్తే ఎడిటర్‌ను లక్ష్యంగా చేసుకుని వరుసగా కేసులు నమోదు చేయటం పత్రికా స్వేచ్ఛను హరించటమేనన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యలను పరిష్కార దిశగా సాక్షి దినపత్రిక బృందం ప్రయత్నిస్తోందన్నారు. దీనిని కూడా అణగదొక్కే రీతిలో పాలకులు వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. దినపత్రిక ప్రతినిధులపై ఎటువంటి కేసులు పెట్టినా తాము ఉద్యమిస్తామని పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో దళిత బహుజన పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎగ్గొని గాంధీ, సీనియర్ న్యాయవాది వడ్డి జితేంద్ర, కొక్కిలిగడ్డ శరత్‌కుమార్, సాక్షి ఆర్సీ ఇన్‌చార్జి అంబటి శేషుబాబు, రిపోర్టర్లు సీహెచ్ రమేష్ బాబు, అశోక్, కౌసర్, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన

అవనిగడ్డ: సాక్షి కార్యాలయాల్లో నిరవధిక విచారణను నిరసిస్తూ, ఎడిటర్, స్టాఫ్ రిపోర్టర్లపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అవనిగడ్డ నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన ర్యాలీ చేశారు. అవనిగడ్డ ప్రెస్‌క్లబ్ నుంచి డీఎస్పీ కార్యాలయం వరకూ మౌన ప్రదర్శన చేశారు. అనంతరం డీఎస్పీ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు పుట్టి శ్రీనివాసరావు, సింహాద్రి కృష్ణప్రసాద్, అప్పికట్ల శ్రీనివాసరావు, పలువురు జర్నలిస్టులు, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్, జైభీమ్‌రావు భారత పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు సముద్రాల అంబేడ్కర్, మండల అధ్యక్షుడు గొరుముచ్చు రవి పాల్గొన్నారు.

సౌకర్యాల కల్పనకు దాతలు ముందుకు రావాలి

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్



అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్

మోపిదేవి: భక్తులకు మరింత సౌకర్యాల కల్పనకు దాతలు ముందుకు రావాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పేర్కొన్నారు. మోపిదేవి శ్రీవల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవస్థానానికి చెందిన కోనేరు ప్రాంతంలో సీజీఎఫ్ నిధులు రూ.1.20 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అంతకుముందు శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు బుద్దు పవన్‌కుమార్ శర్మ పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. డీసీ దాసరి శ్రీరామ వరప్రసాదరావు స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాలు అందించి సత్కరించారు. సర్పంచ్ నందిగం మేరీరాణి, ఎంపీపీ రావి దుర్గావాణి, జెడ్పీటీసీ మెడబలిమి మల్లిఖార్జున రావు, పరుచూరి శ్రీనివాసరావు, కోసూరు నాగమల్లేశ్వరావు, ఎస్.జనార్ధనరావు, పి.రత్నగో పాల్, ఎస్.ప్రశాంత్, ఎంపీడీవో స్వర్ణభారతి, బాదర్ల లోలాక్షనాయుడు, సనకా వెంకట రాజేష్‌బాబు, శీలం అనిల్ పాల్గొన్నారు.

ఘనంగా బాలికల దినోత్సవం

చల్లపల్లి: సమాజంలో అనేక సమస్యలు ఎదురవుతూనే ఉంటాయని వాటన్నింటినీ దాటుకుని ఆత్మస్థైర్యంలో బాలికలు ముందుకు సాగినపుడే అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని ఎమ్మెల్య మండలి బుద్ధప్రసాద్ అన్నారు. స్థానిక నారాయణరావు నగర్‌లోని గురుకుల పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.రాణి, మొవ్వ ఐసీడీఎస్ సీడీపీఓ ఎస్.ప్రసన్న విశ్వనాథ్, ఎంపీపీ కోట విజయరాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ఎంఇఓ-2 పి.వెంకటేశ్వరరావు, చల్లపల్లి, ఘంటసాల సెక్టార్ సూపర్ వైజర్లు సీహెచ్ ఆదిలక్ష్మి, జె.విశ్రాంతమ్మ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ పైడిపాముల అరుణకుమారి పాల్గొన్నారు.

బాణసంచా విక్రయాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



నాగాయలంక: ఈనెల 20వ తేదీన దీపావళి పండుగ పురస్కరించుకుని మండలంలో బాణసంచా విక్రయదారులు, పోలీస్, ఫైర్ అధికారులతో మండల రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ సీహెచ్‌వీ ఆంజనేయప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాణసంచా విక్రయాల విషయంలో నిబంధనలు పాటించాలని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దుకాణాల ఏర్పాటుకు తాత్కాలిక లైసెన్స్‌ల నిమిత్తం ఎనిమిది దరఖాస్తులు అందాయని తహసీల్దార్ చెప్పారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ఆవరణలో బాణసంచా దుకాణాల లేఅవుట్ నిర్దేశించారు. ఎస్.ఐ కలిదిండి రాజేష్, అవనిగడ్డ ఫైర్ అధికారి ఎన్.సుధాకర్, విద్యుత్ ఏఈ వెంకటరాజు, వీర్వోలు, బాణసంచా వ్యాపారులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలపై జీఎస్టీ తగ్గింపు



క్రీడాకారులతో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ, అధికారులు తదితరులు

మచిలీపట్నంఅర్బన్: పేద, మధ్య తరగతి విద్యార్థులు, క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా కేంద్ర ప్రభుత్వం క్రీడా వస్తువులపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించిందని రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తెలిపారు. క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా కోర్టు సెంటర్ నుంచి ఇండోర్ స్టేడియం వరకు జీఎస్టీ తగ్గింపుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును నారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా రంగం అభివృద్ధికి పన్ను రాయితీలు మద్దతుగా ఉంటాయని పేర్కొన్నారు. తరువాత క్రీడా వస్తువులు అమ్మకాల స్టాల్స్‌ను సందర్శించారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, క్రీడా ప్రాధికారిక సంస్థ అధికారి ఝాన్సీ లక్ష్మి, డిప్యూటీ కమిషనర్ జీఎస్టీ రమణ కుమారి, యూత్ సర్వీసెస్ మేనేజర్ సుబ్బారావు, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ హరి కృష్ణ, హాకీకృష్ణ అధ్యక్షుడు సన్నిధి సాయి శ్రీనివాస్, క్రీడాకారులు, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన తప్పనిసరి



సీపీఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మౌనిక

గూడూరు: కార్డియాక్ అరెస్టులను ఎదుర్కొని, వారిని సకాలంలో కాపాడేందుకు కార్డియో పల్మనరీ రిసటేషన్ (సీపీఆర్)పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని లేళ్లగరువు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మౌనిక అన్నారు. సీపీఆర్ అవగాహన వారోత్సవాలలో భాగంగా మల్లవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని జక్కంచర్ల గ్రామంలో శుక్రవారం సీపీఆర్‌పై గ్రామస్తులకు అవగాహన నిర్వహించారు. మౌనిక మాట్లాడుతూ సీపీఆర్ అనేది ఊపిరిపీల్చడంలో ఇబ్బందులు పడుతున్న వ్యక్తులను తిరిగి పునరుద్ధరించడానికి లైఫ్ సేవింగ్ టెక్నిక్‌గా ఉపయోగపడుతుందన్నారు. గుండె పైభాగంలో ఉండే స్టెర్నమ్ అనే ఎముక వద్ద ప్రెషర్ ఇచ్చి, గుండెను స్టిమ్యులేట్ చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎక్కువ ప్రెషర్ ఇస్తే ఎముక విరిగే అవకాశం ఉంటుందని, అలాగని వీక్‌గా చేస్తే ప్రెషర్ సరిపోదన్నారు. ఒక మోతాదులో చేయడాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకుని ఉండాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శి ఎం.రాఘవమ్మ, ఎంపీహెచ్ఈఓ వీరయ్య, హెల్త్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, ఏఎన్ఎం భవాని, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

మచిలీపట్నంఅర్బన్: ప్రజలకు హెచ్ఐవీ, ఎయిడ్స్, టుబర్క్యులోసిస్ (టీబీ), సుఖ వ్యాధులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబటి వెంకట్రావు తెలిపారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పాఠశాల ల్లోని విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ అవగాహన పెంపొందించేందుకు ఆటలు, క్విజ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు నగదు, ప్రశంసా పత్రాలు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాఅధికారి ఎస్.సరళ కుమారి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ ఎల్.మధుసూదన్‌రావు, సీఎస్ఓ సాక్షి గోపాల్‌రావు, సీపీఓ కేరవికుమార్, సాల్మన్‌రాజు, రెక్ నోడల్ ఆఫీసర్, కే రంగనాయకులు, గెస్ట్ ఫ్యాకల్టీ పీవీ నరసింహారావు, సీహెచ్.నూకలక్ష్మి, టీబి ప్రోగ్రాం మేనేజర్ శశికళ, కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అరుణ, కృష్ణ యువజన సంక్షేమ సంఘం మేనేజర్ ప్రశాంతి పాల్గొన్నారు.

జీవన ఎరువులతో దిగుబడి, ఆదాయం అధికం

ఘంటసాల: జీవన ఎరువులతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి, ఆదాయం వస్తుందని కేవీకే సస్య పోషణ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.వెంకటలక్ష్మి రైతులకు తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీవన ఎరువుల అవగాహన వారోత్సవాలు శుక్రవారం ముగిశాయి. డాక్టర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి జీవన ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ వెంకటలక్ష్మి కోరారు. కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ రేవతి, రైతులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ

మోపిదేవి: విద్యపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల ప్రత్యేక అధికారి వయోజన విద్య

సంక్షిప్తంగా...

ఉపసంచాలకులు హాజీ బేగ్ అన్నారు. మండలంలోని బాలికల వసతి గృహం, ఆశ్రమ పాఠశాల వసతి గృహాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, స్టోర్ రూమ్‌లు పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో సమావేశమై నైపుణ్యాలపై పలు ప్రశ్నలు సంధించారు. చిన్నతనం నుంచే భవిష్యత్ ప్రణాళిక ఏర్పరుచుకోవాలని సూచించారు. బాలికల వసతి గృహం వార్డెన్ నాగలక్ష్మి, ఆశ్రమ పాఠశాల వసతి గృహం వార్డెన్ సురేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ సెమినార్లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

మచిలీపట్నంఅర్బన్: విద్యార్థుల్లో ఆలోచనాశక్తి, పరిశోధనాత్మక దృష్టికోణం పెంపొందించేందుకు సైన్స్ పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా విద్యాధికారి పీవీజే రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కృష్ణా జిల్లా స్థాయిలో జిల్లా సైన్స్ అధికారి మొహమ్మద్ జాకీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సైన్స్ సెమినార్‌లో ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. జిల్లా స్థాయిలో గిన్నెల స్రవంతి (జెడ్పీహెచ్ఎస్, పెనమలూరు) మొదటి స్థానం, సుద్దులూరి షీలా రాణి (జెడ్పీహెచ్ఎస్, ఆరుగోలు) రెండవ స్థానం, సాలా వాగ్దేవి (ఎంపీఎల్ పార్క్ హైస్కూల్, మచిలీపట్నం) మూడవ స్థానం సాధించారన్నారు. వీరు రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో పాల్గొనే అర్హత పొందారని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు శనివారం విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాల ఎస్.జె. సెంటర్‌లో జరుగుతాయన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా తమ ప్రతిభను ప్రదర్శించి కృష్ణా జిల్లాకు గౌరవం తీసుకురావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గూడూరు: మండల పరిధిలో పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ లైన్ల నిర్వహణ చేపడుతున్నట్లు ఏపీసీపీడీసీఎల్ మచిలీపట్నం ఈఈ జి.గోవిందరావు తెలిపారు. దీనిలో భాగంగా కప్పలదొడ్డి, కంకటావ, ఆకులమన్నాడు, నారికేడాలపాలెం, లేళ్లగరువు, గురిజేపల్లి, గండ్రం, నాగవరం, రామానుజ వత్తర్లపల్లి గ్రామాలకు శనివారం ఉదయం 6 గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

చదువుతోపాటు జనరల్ నాలెడ్జి ఉండాలి

బంటుమిల్లి: విద్యార్థులు చదువుతోపాటు జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన ఉంటే ప్రతి రంగంలోనూ రాణించవచ్చని అవనిగడ్డ ప్రగతి విద్యాసంస్థల అధినేత సనకా పూర్ణచంద్రరావు అన్నారు. స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులకు గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న పలు రకాల శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగించారు. విశ్వభారతి స్కూల్ ప్రిన్సిపాల్ గౌరిప్రసాదు, మచిలీపట్నం సెయింట్ జాన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ జాన్‌లు పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. పాఠశాల డైరెక్టరు సాబూజాన్, ప్రిన్సిపాల్ ఝాన్సీసాబూ పాల్గొన్నారు.

పాఠశాలకు స్పీకర్ బహూకరణ

గూడూరు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాలకు ట్రాలీ స్పీకర్ సమకూర్చారు. 2006- 07 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు సెప్టెంబర్ 30న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలకు ఉపయోగపడాలనే సంకల్పంతో రూ.12,500 విలువైన ట్రాలీ స్పీకర్‌ను శుక్రవారం పాఠశాల హెచ్‌ఎం జి.వి.విజయకుమారికి అందజేశారు. పూర్వ విద్యార్థులు మస్తాన్ అలీ, బావిరెడ్డి అనీల్, పీడీ అరుణకుమారి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీలకు రొట్టెల పంపిణీ

తలగడదీవి(నాగాయలంక): విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణదేవరాయలు 496వ వర్ధంతిని మండలంలోని తలగడదీవిలో మండల శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం, నియోజకవర్గం కాపునాడు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించారు. అధ్యక్షుడు భోగాది సోమశేఖర్(చిన్నారి) నేతృత్వంలో తలగడదీవి, దిండి గ్రామాల్లో 130 మంది గిరిజనులకు (ఎస్టీ, యానాదులు) రొట్టెలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు జయంతి, పట్టాభిషేకం మహోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలుగు భాష వైభవాన్ని పెంపొందించిన రీతిని సోమశేఖర్ కొనియాడారు. పంచాయతీ సభ్యుడు గంగయ్య, లోయ నరసింహారావు, ఉయ్యూరు కృష్ణ, భోగాది ప్రసాద్ , భోగాది రాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో భోగలింగేశ్వర విగ్రహ ప్రతిష్ఠ

పెడన: మండల పరిధిలోని మడక గ్రామంలో కొలువై ఉన్న శ్రీ గంగ, పార్వతి సమేత భోగలింగేశ్వర పునఃప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాలుగా భూగర్భంలో ఉన్న శివలింగాన్ని భక్తుల సహకారంతో కమిటీ సభ్యులు బయటకు తీసి పండితులు గుగ్గిలం కన్నయ్యశాస్త్రి శిష్య బృందం వేద మంత్రాల మధ్య ఘనంగా ప్రతిష్ఠ చేశారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

శ్రీహరిప్రసాద్‌కు ఏసీపీగా ఉద్యోగోన్నతి

మచిలీపట్నంటౌన్: నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో టౌన్ ప్లానింగ్ అధికారి (టీపీఓ)గా విధులు నిర్వహిస్తున్న కే శ్రీహరి ప్రసాద్‌కు ఉద్యోగోన్నతి లభించింది. నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ)గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ ఆర్.జె.విద్యుల్లత ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు శ్రీహరి ప్రసాద్‌కు శుక్రవారం అందాయి. ఇక్కడ ఏసీపీగా పనిచేసిన మల్లికార్జునరావు ఇటీవల గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీపై వెళ్లారు. ఈ ఖాళీలో శ్రీహరి ప్రసాద్‌ను నియమిస్తూ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏసీపీగా ఉద్యోగోన్నతి పొందిన శ్రీహరిప్రసాద్‌ను నగరపాలక సంస్థ ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

కార్మికుల వేతనాలు విడుదల చేయండి

మచిలీపట్నంఅర్బన్: కార్మికుల పెండింగ్ జీతాలు నెలల తరబడి చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కృష్ణా జిల్లా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ దివ్యవాణి తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల వేతనాలను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సంఘం నాయకులు డీఈవో పీవీజే.రామారావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగినా వేతనాలు పెరగకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ జీతాలను విడుదల చేసి, ప్రతి నెలా ఐదో తేదీకి బిల్లులు, వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మండల అధ్యక్షురాలు మోకా లక్ష్మి, రాజ్యలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, వాకలమ్మ, కృష్ణకుమారి, సీఐటీయూ మండల కన్వీనర్ సీహెచ్.జయరావు తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం సభ్యుల ప్రమాణ స్వీకారం

పెడన: పట్టణ పరిధిలోని పైడమ్మతల్లి దేవస్థానం నూతన ట్రస్ట్‌బోర్డు సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈఓ జీవీ కృష్ణారావు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా దాసు వాయునందనరావు, 11 మంది పాలక మండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. బి.వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు. ట్రస్ట్‌బోర్డు అధ్యక్షుడిగా ఎన్నికైన వాయునందనరావును పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.